అని తెలుపబడినటుల, సాక్షాత్ శ్రీరామలక్ష్మణులే, పరమప్రేమతో ఆయనకు "రామదాసు" అని, నామంబిడి ప్రథమ పిలుపు ఆయనను "రామదాసా!"యని వారే పిలిచిరి. ఇట్టి అసమాన భక్తాగ్రేసరుడగు శ్రీరామదాసు "దాశరథీ శతక"మను దివ్య ప్రబంధమును గూడ రచించెను. అత్యంత మృదుమధుర పదలాలిత్యమునందును, అత్యద్భుత భావ ప్రదర్శనమునందును, పరమభక్త ప్రపన్నులకు స్వానుభవవిదితమగు భగవద్గుణానుభవ అమృతధారలలో నోలలాడుచు, వెదచల్లుట యందును, ఈ "దాశరథీ శతకము" సాటిలేనిదై, శ్రీ ఆళ్వారుల దివ్య ప్రబంధములతో సమానముగ తులతూగుచున్నది.

కావుననే, శ్రీ త్యాగరాజు శ్రీరామదాసును నారద, ప్రహ్లాద, పరాశరాది పరమ భాగవతోత్తములతో సమానుడని గ్రహించి, తన హృత్కమలమునందాయనను, పరమ గురువుగ స్వీకరించెను.

వీరిద్దరి యొక్క భాష, శైలి, భావప్రదర్శన సామ్యము లను కొన్నింటినైన సందర్భోచితముగ తిలకింపగలము.



శ్రీ త్యాగరాజుగారికి, శ్రీ పోతనాకృత ఆంధ్ర భాగవతము నిత్యపారాయణ గ్రంథము, మృదు, మాధుర్య కవితా శైలిలో వీరిద్దరికి సామ్యముకలదు. శ్రీ పోతనా మాత్యుడు కూడ అసమానానన్య శ్రీరామభక్తుడు. ఆయన రచించిన శ్రీమదాంధ్ర భాగవతము శ్రీ వ్యాసకృత శ్రీ భాగవతమును మించిన భక్తిరసామృతవాహినియని విఖ్యాతిగాంచియున్నది. మరియును, ప్రభువుల యొక్కయు, ధనమదాంధ్రుల యొక్కయు ఆశ్రయమును నీచాశ్రయమని నిరసించి భగవదాశ్రయమే మహదాశ్రయ మని, యనుష్ఠించిన విషయములో శ్రీ పోతన శ్రీ త్యాగ రాజులు సమానులు.

శ్రీ పోతన:

**ఉ॥ బాలరసాలసాలనవపల్లవకోమల కావ్యకన్యన్**
**గూళలకిచ్చి యప్పుడుపు కూడుభుజించుట కంటె సత్కవుల్**
హాలికులైననేమి? గహనాంతరసీమల కందమూల గౌ
ద్దాలికులైననేమి? నిజదారసుతోదరపోషణార్థమై

అని చెప్పిన మహానుభావుడు.

శ్రీత్యాగరాజు కూడనట్లే,

**(కేదారగౌళి - గౌళి)**
**కరుణాజలధే! దాశరథే!**
**ధనమదమున నుండు మనుజుల నేను యా**
**చన సేయగలేనురా**
**(బిలహరి-త్రిపుట)**
**నరసింహా! నను బ్రోవవే, శ్రీలక్ష్మీ ॥నర॥**
**కొరమాలిన నరులగొనియాడను, నేను**
**(కళ్యాణి-బాపు)**
నిధి చాల సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా?
(సాళగ భైరవి - ఆది)
పదవి, నీ సద్భక్తి గల్గుటే ॥ప॥
ధరణీశుల చెలిమి యొక పదవియా? ॥ప॥
(ఛాయాతరంగణి - ఆది)
కృప జూచుటకు వేళరా, రామ
పరమార్థమౌ మార్గమెరుగరు
ప్రభువుకెల్ల నీచో సేవకులురా
(రూపవతి-త్రిపుట)
నీ మొరబెట్టితే మదిలోన నీకాయాసమేలరా?
**ఈ మానవార్ధములనుగోరి, యెల్లవారివలెనుండకను ॥నే॥**
**(సింధురామక్రియ - ఆది)**
**సుధామాధుర్యభాషణ! సుధాకరానన!**
**రాదనుచు, సుందరాకార । నీ**
**పరాయణుల చెలిమిరాగోరు త్యాగ**
**రాజనుత!...**
**(గౌళిపంతు - ఆది)**
**మోసబోకు వినవే సత్సహవాసము విడవకే ॥**
**అల్పాశ్రయమున గల్గు వెసనములు**
**కల్పాంతరమైనబోవు, శేష**
**తల్పశయనుని నెరనమ్మితే సం**
**కల్పమెల్ల నీడేరును; మనసా । ॥మో॥**

అని తెల్పిన మహానుభావుడు. అంతియకాదు. సత్కవులకు వారి రచన వారి ముద్దుల కూతురగు "కావ్య కన్యక" - "పల్కుబోటి". వారి కావ్యరచన సాక్షాత్ భగవద్విషయమగునప్పుడు, ఆమె వారికి పరమ పవిత్ర రూపిణియగు పుత్రిక. అట్టి బిడ్డను నీచమానవులకిచ్చి, వారిని కృతిభర్తగా నంగీకరించుటకు సత్కవులెట్లు సహింపగలరు?

శ్రీ పోతనామాత్యుడు

**"బాలరసాలసాల నవ పల్లవ కోమల కావ్యకన్యకన్**
**అను పద్యములో జెప్పిన భావమునే, శ్రీత్యాగరాజు.**
**(రంజని-రూపకము)**
**దుర్మార్గచరాధములను - "దొరనీవ"న జాలరా**
**"పలుకుబోటిని" సభలోన పతితమానవులకొసగు**
**ఖలుల నెచ్చట బొగడని, శ్రీకర! త్యాగరాజవిపుత ॥దు॥**

అనియు "(యమునా కళ్యాణి - ఆది) నారాయణ హరి! నారాయణా! హరి!

**కోటీశులగని సాటిలేని పల్కు**
**బోటి నొగిగి ముమ్మాటికి వేడను ॥నా॥**

అనియు, అత్యంత మనోహర వాక్కులతో వర్ణించి తెల్పెను.

ఈవిధముగ, శ్రీభద్రాచల రామదాసు, శ్రీ పోతనల పరమ భక్తి తేజోబల సంపద్యుత అవతారౌన్నత్యముతో వచ్చినవాడు శ్రీ త్యాగరాజు.

వారి (ఆ వాగ్గేయకారులు) భక్తి మహిమాన్విత గళములను ఆరాధించినంత కాలము, ప్రస్తుత క్షాళితమూ, కల్మశములతో శ్రవణంచేస్తున్న 'రాక్‌రోల్' విన్న పాపం కొంతయినా ఉపశమనం చేయకలుగుతున్నది. ఇందుకు మ్యూజిక్ అకాడమీలను, దాక్షిణాత్య సంగీత సభలను, వాటిని పోషిస్తున్న ఋషితుల్యులు సద్గురు శివానందమూర్తి గారూ, చెన్నయ్‌లోని తెలుగు ప్రముఖులూ, కర్ణాటక సంగీత సభల పోషకుడు డా॥ నల్లి కుప్పుస్వామి చెట్టి ప్రభృతులకు శతాభివందనము లందచేస్తున్నా. ●


SRI RAJARAJESWARI JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation

# సత్యమును పలుకండి! ప్రియముగా మాట్లాడండి!

- శ్రీశ్రీ స్వామియోగిరాజ్
అమర్ జ్యోతీ మహారాజ్ (పాలంపూర్)



యోగిరాజ్‌తో నల్లి కుప్పుస్వామి చెట్టి

విశ్వామిత్రుడు క్షత్రియుడు. రాజతంత్రము లెరిగినవాడు. దూరదర్శి. తపఃసంపన్నుడు. రామలక్ష్మణులను యాగ సంరక్షణార్థమై వనములకు ఏగునప్పుడు ఈ వార్త ఆ ఋషి వరేణ్యునికి తెలిసింది. క్షత్రియుడైననూ బ్రహ్మ జ్ఞానము కలవాడు. క్షత్రియ బలమును, బ్రాహ్మణ విజ్ఞాన శక్తినీ ఒకటిగ చేసిననాడు, దేశము బలపడుతుందని, సత్య, ధర్మ, శాంతి పరంగా హిందూ సంస్కృతి పునరుద్ధరింప బడుతుందని, పౌరుల్లో, పాలకుల్లో దేశభక్తి ప్రబలుతుందనీ విశ్వామిత్రుడు ధృఢ భావం కలవాడు కాబట్టి యాగానంతరం రామ లక్ష్మణులను తోడ్కొని సీతాస్వయంవరమున పాల్గొనుటకు మిథిలకు వెళ్లాడు.

ఇక్కడ గమనించదగిన విషయమే మన వశిష్ఠుడు బ్రహ్మజ్ఞాని, శ్రీరాముని వంశ గురువు, శ్రీరాముడు పరాక్రమశాలియైన క్షత్రియుడు. కోసల, మిథిల రాజ్యములు బలమైన రాజ్యములు - ఇలా రెండు శక్తులు కలిసిననాడు భారతదేశం తొల్లి పేరొందిన ధర్మభూమిగా పునర్భవిస్తుందని ముందే విశ్వామిత్రుడు భావించాడు. బలమైన రెండు రాజ్యాలను బంధుమిత్రులుగా సమీకరించడానికి నిశ్చయించు కున్నాడు. ఈ పథకం ప్రకారమే విశ్వామిత్రుడు దశరథుణ్ణి కలుసుకోవడం, రామలక్ష్మణులను తాను వనములో చేస్తున్న యాగానికి. రాక్షస బాధ లేకుండా, రాక్షస సంహారం దుష్టశిక్షణ జరిగేవిధంగా, వశిష్ఠుని మూలకంగా దశరథుని అంగీకారం పొంది, రామలక్ష్మణులను తోడ్కొని రావడం జరిగింది.

భారతీయులకు సత్యం పలుకడం, ధర్మంగా నడుచుకోవడం, ప్రియంగా మాట్లాడడమనేవి ముఖ్య ధర్మాలు. దశరథ మహారాజు పాలన చివరి రోజుల్లో ఉత్తర భారతదేశమున సత్యం పలుకడం, ధర్మబద్ధంగా నడుచుకోవడం, ప్రియంగా మాట్లాడుకోవడం తగ్గడంతో బాటు, దేశభక్తికూడా క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. బలమైన ప్రభువుల పాలన లోపించడంతో ఉత్తర భారతదేశమంతా చిన్న చిన్న రాజ్యాలుగా చీలిపోయింది. పరాక్రమశీలురైన పరిపాలకులు లేని కారణంగా దేశం చిన్న చిన్న ముక్కలైపోయింది. ఈ చిన్న రాజ్యాలనన్నిటినీ చేర్చి, ఓ పెద్ద రాజ్యంగా తీర్చిదిద్దగల రాజు లేకపోయాడు.

పైగా బ్రాహ్మణులకు రాజ్యపాలనంపై ఆసక్తి కలిగింది. కారణమేమైననూ, వారందరూ పరశురాముని ఆధిపత్యమున చిన్న చిన్న క్షత్రియ రాజులను సంహరించి, ఆ రాజ్యములను ఒకటిగా చేయడం జరిగింది. అయితే ఆ కాలమున రెండు రాజ్యములు బలంగా ఉండేవి. ఒకటి కోసల రాజ్యము, రెండవది మిథిలాపురి రాజ్యము. శక్తివంతమైన రాజ్యాలుగా ఉండేవి.

ముస్లిములు మన దేశంపై దండయాత్రలు చేస్తూ వచ్చి, భారతావనిని కొల్లగొడుతూన్నప్పుడు, హిందూ రాజులు ఒక్కుమ్మడిగా కలిసి ఎదిరించలేక పోయారు. కొందరు రాజ్యములు అప్పగించిరి, మరికొందరు వారికి దాసోహం పలికిరి.

హిందూ ధర్మము, హిందూ సంస్కృతి, హిందూ కళాచారములు నాశన మవడం చూస్తూండినారే తక్క ఎదుర్కొనలేకపోయిరి. కుట్రలు, పరస్పర ద్వేషాలు, అసూయలతో కొట్లాడుకునిచుండిరి. ఐకమత్యము అనునది, దేశభక్తి అనునది కించిత్మాత్రము కూడా లేకపోయినది. పరశురాముని క్షత్రియ ద్వేషం కారణంగా, క్షత్రియ నాశనం కావడం, మరోప్రక్క వేరే మతములు వారు కల్గించిన ఉపద్రవంతో హిందూ ధర్మము, సంస్కృతి క్షీణిస్తుండా, రాజుల అంతర్యుద్ధాలకు అంతము ఉండదా అనే విపత్కర పరిస్థితుల్లో ప్రజల్లోని సత్యము, ధర్మము, ప్రియభాషణములు క్షీణించినవి. సఖ్యత అనునది లేకుండిపోయినది.

మిథిలాపురిలో సీతాదేవి స్వయంవరం ప్రకటించబడినది. కోసల రాజ్యానికి ఆహ్వానం పంపలేదు. అయితే ఇతర రాజ్యాలన్నిటికీ ఆహ్వానం వెళ్లినది.

రామకథ, రామాయణ మహత్యం మానవుల జీవిత సత్య బోధనా చరిత్రం. మానవులు పాటించవలసిన న్యాయ, ధర్మ సూత్రములున్నాయ్. మన సమాజం, మన పరివారము క్షేమముగా జీవించడానికి తగిన నీతిధర్మములను బోధించిన మహత్తర కావ్యం. 'రాయాయణము నందు స్త్రీలు, పురుషులు, బంధువులు, మిత్రులు, సేవకులు, వానరులు, పక్షులు, కీటకాలు, గిరులు, తరువులు అన్నిటితో యెలా మసలుకోవాలో అందందు వచ్చే పాత్రల ద్వారా హృదయాన్ని హత్తు కునేట్టు చేసిన మహత్తర కావ్యం. శ్రీరాముడు మానవరూపము ధరించిన భగవంతుడు. రామాయణ కాలమున కూడా జాతి కుల భేదములుండెను. వ్యవసాయము చేసిన బ్రాహ్మణులను కూడా, వారు బ్రాహ్మణ కులమున జన్మించిన బ్రాహ్మణులుగానే భావించబడిరి. రాముడు నీతిపరుడు, ధర్మపరుడు, ప్రభువైననూ మానవునిగానే మనుగడ సాగిస్తూ, కొన్ని పొరపాటులు చేసెనని అందురు. ఉత్తరాకాండలో శంభుకుని శిరచ్ఛేదం చేయించడం, వాలిని తంత్రముగా సంహరించడం, అగ్నిప్రవేశం చేసి పాతివ్రత్యం నిరూపించిన సీతను నిండు గర్భిణియని భావించకుండా, అడవికి పంపించడం ధర్మపరిపాలకుడైన శ్రీరామునికీ మూడు మచ్చలంటారు.

మనం మంచి నీరు త్రాగవలెనన్న దాహము కలుగవలెను. ధర్మసూత్రములను పాటించుటకు మనం మంచి శ్రద్ధా శ్రమనూ తీసుకోవాలి. మనకు ధర్మము బోధించే మంచి గ్రంథములున్నాయ్. ధర్మబోధకులున్నారు. అయిననూ క్రమశః ధర్మము క్షీణిస్తూనే ఉన్నది. ఇందుకు ప్రధాన కారణం మనం ధర్మం పాటించా లనుకున్ననూ ఎందుకో పాటించలేకున్నాం. కారణమేమన మనకు ఆత్మవిశ్వాసం కరువవుతున్నది. మన బలహీనతలను మనం ఎరుగకున్నాం. ఈ ప్రపంచమున

తిరిగి ధర్మము నిలబెట్టవలెనని, మానవునికి మంచి చెడులు తెలియచేయ వలెను. మానవుని అంతరాత్మయందు మాలిన్యము నిండి వున్నది.

ప్రపంచమునందు సత్యధర్మములను పైపై నోటిపలుకులుగ పలుకుచున్నారే గాని, మనసులోగానీ, ఆచరణలోగానీ లేశమాత్రమూ కనుపడుట లేదు. ఈ పరిస్థితి మారవలెననిన మంచి నడత, మంచి పనులను చేస్తూ, మనిషి మంచి గుణముల మేలు కలియకగ మారవలెను. వానిలోని పేదరికము నందు శూన్యమే కనిపిస్తున్నది. ఈ శూన్యమును తెలియచేయుట కష్టము. కానీ అసాధ్యము కాదు. ప్రశాంతముగా, దీర్ఘంగా ఆలోచించిన నిజము బోధపడును. ఎక్కువ మంది ఈ ఆత్మచింతన చేయుటకు ఇష్టపడుటలేదు. తనలో ఏఁవీ లేదని శూన్యమనస్కులౌతున్నారు. ముందు ఆత్మను శుద్ధి చేసుకోవాలి. సత్యం, శివం, సుందరం, ఆనందం, ఇవి ఏవియు మనసులందు లేవు.

ప్రపంచంలోని పౌరులు సత్యధర్మములను మాటలందు మాత్రమే చెబుతున్నారు. ఆచరణలో చూపించడం లేదు. ధర్మమునకు విలువే లేకుండా పోయినది. ఈ పరిస్థితిలో మార్పురావాలి. మానవునిలో మంచితనం నెలవు కావాలి. పేదతనములోని శూన్యతతో వారు సత్యము గ్రహించుట లేదు. ఇది వారికి తెలియచేయుట కష్టమే. కానీ అసాధ్యము కాదు. ప్రశాంతముగా, సుదీర్ఘంగా ఆలోచింపచేసిన నిజము బోధపడును. ఎక్కువమంది ఈ ఆత్మచింతన చేయుట లేదు, చేయుటకు ఇష్టపడుటనూ లేదు. తనలో ఉన్న శూన్యమును తరిమివేయవలెను.

ఆత్మను శుద్ధి చేయుటకు మనలో సత్యం, శివం, సుందరం, ఆనందం, ప్రకాశం అనునవి ఏవీ మనలో లేవని గ్రహించవలెను. నిజమైన ఆత్మ యోగమును పొందుటకు పలుపలు సాధనములున్నవని ప్రచారము జరుగుచున్నది. ఈ ఉపాయము మానవుని చిక్కుల్లో ఉంచును. ఆత్మకు విరుద్ధముగా సనాతన బోధ చేయరాదు.

మనము ఈ జీవితమును మంచిగా ఉపయోగించుకోవలెను. చెడుదారికి పోరాదు. ఎవరికీ తలవంచుకుని నిలువరాదు. ఏ చెడు పనులు చేయరాదు. ఇందువలన జీవితమే నశించిపోవును. మన అంతరాత్మకు విరుద్ధముగా నడిచినందున నరకమునకు పోగలము.

స్వర్గము చేరుటకు మంచి మంచి పనులను చేయవలెను. నిజానికి స్వర్గము నరకము ఈ లోకమునందే ఉన్నది. పరులకు మంచి చేయువారు స్వర్గమునకు పోవుదురు. ఇక్కడే స్వర్గమును నిర్మిస్తున్నారు. పరులకు కీడు చేయువారు ఇక్కడే నరకమును కూరుస్తున్నారు. ఈ పరులను వారు ఒక్క మానవమాత్రులే కాదు. అన్ని జీవరాశులు పరులు క్రిందనే వస్తవి. జీవితమును నరకము పాలు చేయుటెట్లు అని మీరు అడగవచ్చును. చెడు, నాశనము, కీడుచేయుట, కుటుంబ సభ్యులను విసిగించుట, వారిని అవమానించుట కారణంగా తన జీవితము, పరుల జీవితము నాశనమగుచున్నది. హత్యలు, దోపిడీలు, లంచములు వంచన కారణముగా కూడా జీవితము నాశనమగును, నరకమునకు దారితీయును. పై చెడ్డ పనులు చేయకుండా, మంచి పనులు చేయుటకు శ్రద్ధ వహించిన జీవితము ప్రకాశవంతముగా నుండును. పరులను అవమానించుట, కీడు కలిగించుట వలన తనకు తానే నాశనమగును.

రావణుడు రాముని అవమానించినందున రాజ్యము కోల్పోయెను. ద్రౌపది దుర్యోధనుని అవమానించినందున మహాభారత యుద్ధము జరిగి పెద్ద కుల నాశనము జరిగినది. ఈ యుద్ధములో భర్తలు చనిపోయి భార్యలు విధవలైరి. ఉత్తర భారతదేశమున ధననందుడను మహారాజు బ్రాహ్మణ పండితుడైన చాణుక్యుణ్ణిఅవమానించినందున రాజ్యమును, ప్రాణమును కోల్పోయెను. జయచంద్రుడు పృధ్వీరాజును అవమానించినందున భారతదేశము బానిసదేశముగ మారి పోయెను. దానియొక్క ప్రభావమును మనమింకనూ అనుభవించుచున్నాము.

సిమ్లా కాంగ్రెసు సభలందు మనం జిన్నాను అవమానించినందున భారత దేశము రెండుగా చీలిపోయెను. ఇట్లు ప్రపంచంలో జరుగు చాలా సంభవములకు ప్రధాన కారణము యితరులను దూషించుట, అవమానించుట, నిందించుటయే కారణం. ఇంకా పరివారములను దూషణముల్జేసిన అంతరము మనఃస్థాపములకు కారణమగుచున్నాము. నా హిత వచనములను అవమానించిన వారికి కీడే జరుగును. దాని ప్రభావం చాలాకాలము ఉండును.

కావున ప్రియ మిత్రులారా! ఇతరులను ఎప్పుడూ దూషించకండి. కఠిన మాటలతో వారి మనమును నొప్పించకండి. ప్రియముగ తియ్యగ మాట్లాడండి. సత్యం భూయాత్, ప్రియం భూయాత్ అని అన్నదిందువల్లనే! కఠిన మాటలతో ఎవరినీ నొప్పించవద్దు. దూషించవద్దు. మృదు భాషణయే మనకు మంచిది. సత్యమునే పలుకుట వలెననే జయమందుమని భావించండి. ప్రియభాషణ మెప్పుడూ మంచిదే. సొంపుగా, మితంగా, మృదువుగా మాట్లాడడం, ఇతరులకు అర్థమయ్యేలా మాట్లాడడం, శ్రేయం కూర్చేలా మాట్లాడడం చాలా మంచిని పెంచుతుంది. మన వాక్కులో అమృతం విషం రెండూ వున్నాయ్. కోపము, తాపము, మదగర్వములున్నాయ్. విషయము గ్రక్కే మాటలకన్నా, అమృతంనిండే మాటల్లో మంచి విజృంభిస్తుంది. చెడు మాటలు వలన మనసు గాయపడుతుంది. శరీరమునకు కలిగిన గాయపు పుండు మానుతుందిగానీ, మనసును గాయపరిచిన పరుషపు మాట వలన గాయము అంత త్వరగా మానదు. చెడు మాటల ద్వారా ఏర్పడిన మనోగాయము మానదు. చెడు మాటలను విడనాడండి, మంచి మాటలను మాట్లాడండి. అనవసర ప్రస్తావనం కూడా అనర్థాన్నే కొనితెస్తుంది. అందుకే పెద్దలు అడుసు త్రొక్కనేల కాలు కడగనేల యని ఒద్దిగ సుద్దులు చెప్పారు. సత్యం పలుకండి! ధర్మంగా నడవండి. మంచినే మాట్లాడండి, మంచిగా వర్తించండి. ఇందువలన మీరందరూ సంతోషంగా ఉండగలరు; సుఖంగా జీవించగలుగుతారు.

**దేశసేవ భావనాపరులు కండి.**

నేను దేశమూ ఒకటే! దేశ క్షేమమే నా క్షేమం. దేశము సుసంపన్నం కావాలి. పరుల క్షేమం కోరినప్పుడే మనకూ క్షేమం కలుగుతూంది. దేశానికి కలిగించే నష్టమే మీకూ కలుగుతుంది. దేశానికి మేలు చేస్తే మీకూ కలుగుతుంది. దేశానికి మేలు చేస్తే మీకూ మేలు కలుగుతుంది. దేశ సేవ నా బాధ్యతయని ఎవరికి వారు తలపోయాలి.

నీకు దొరికిన ఫలైశ్వరాలను ఇతరులను కూడా వీలైనంత మేరకు పంచిపెట్టు. మిగిలినవే అమృతమని భావించి ఆస్వాదించు అనుభవించు ప్రేమ, వాత్సల్యం, స్నేహం, పరస్పరం పెంచుకుంటూ జీవిత పర్యంతమూ సుఖానందములను పొందుతూ జీవితమున పసలేని ఆనందము పొందుము.

– (సనాతన జ్యోతిమలర్ – 2012)

SOUTHERN TRAVELS™
happy holidaying...
SOUTHERN TRAVELS PVT.LTD.
(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
Winners of National Award as "The Best Domestic Tour Operator"
2 Times in a row securing 1st Position in India from the
Ministry of Tourisim, Govt. of India
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN
ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN™
style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతితెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport

# ఆంజనేయుడు ఆంధ్రదేశంలోనే పుట్టాడు


ఆంజనేయ స్వామి వారు ఆంధ్రదేశంలోనే జన్మించారు. ఆంధ్రదేశంలోనే పెరిగారు. ఆంధ్రదేశంలోని శ్రీరామలక్ష్మణుల పర్యటనా (సీతాన్వేషణ) సందర్భములోనే శ్రీరామలక్ష్మణులను కలుసుకున్నారు.

శ్రీవేంకటేశ్వర వాస క్షేత్రమైన తిరుమల కొండలోని అంజనాద్రి కొండలో 'జాబూలి' క్షేత్రమందు పరిపూర్ణ రుద్రావతారునిగా జన్మించారు.

**'వైశాఖ మాసి కృష్ణాయాం దశమీ**
**మంద సంయుత పూర్వాభాద్ర**
**కుంభరాశౌ మధ్యాహ్నే కర్కాటాంశకే**
**కౌండిన్య వంశే సంజతౌ హనుమా నోంజనోద్భవః'**

అని పురాణం చెబుతుంది.

వైశాఖమాసం కృష్ణ పక్ష దశమీ దివ్య తిథినాడు శనివారం పూర్వాభాద్ర నక్షత్రంలో జన్మించారు. ఆ సమయంలో ఆకాశం నుంచి పుష్ప వృష్టి కురిసింది. స్వర్గంనుంచి దేవతలు





దివ్యదుందుభిలు మ్రోగించారు. దేవ గంధర్వులు ఆనందంతో నృత్యం చేశారు. సిద్ధులు, చారణులు స్తోత్రాలు చేశారు. పుష్పాలు సుగంధాలు వెదజల్లగా – ఆ పరిమళపు సొంపులో తుమ్మెదలు నాదప్రదంగా మోదం చేశాయ్. ప్రకృతీ పురుషులు ఆనందించారు. రాక్షసుల కిరీటాల్లోని రత్నాలు జారి క్రిందపడ్డాయి. ఆయన పుట్టడమే రత్న కిరీటము, భుజకీర్తులు, యజ్ఞోపవీతం కోటిసూర్య కిరణ తేజంతో అవతరించారు. సాక్షాత్పరమశివుడే సకల దేవతాంశలతో, విష్ణు సంభూతుడైన శ్రీరామచంద్రుడు చేసే రాక్షస సంహారంలో తోడుగా ఉండుటకై ఆంజనేయునిగా అవతరించాడు. రాముని అనుగ్రహపాత్రుడై రామాలింగనం పొందిన అదృష్టవంతుడు. రామునిచే చిరంజీవిగా ఆశీర్వదింపబడి 'రామస్మరణం' ఉండే ప్రాంతములందెల్లడా ఆయన ఉంటూనే ఉంటారు. దాస్యభక్తికి నిదర్శనంగా ఆంజనేయులవారినే చెప్పుకోవాలి. ●

Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

If you want Comfortable Stay-
Stay at

badam group

BADAM BALAKRISHNA HOTEL

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# జమున సాత్విక హృదయం కల నైజం, ఆత్మగౌరవాన్ని పాటించే మనఃస్తత్వం!



హంపీ నగర కన్య , జక్కనాచార్యుని చిత్రాల్లా, రవివర్మ వర్ణ చిత్రంలా ఉండే సహజ సౌందర్యరాశి జమున. మనిషి ఎంత సౌందర్యంగా ఉంటుందో, హృదయ మంత సౌందర్యంగా ఉంటుంది. ఒకరిననడం గానీ ఒకరిచేత అనిపించుకోవడానికి గాని ఇష్టపడని వ్యక్తి. జమున తండ్రి గారికి నేనంటే ఎంతో గౌరవం.

సినిమా రంగ ప్రవేశానికి వస్తే బి.వి.రామానందం తీసిన చిత్రం మొదటిచిత్రం కావలిసినది. కారణాంతరాలుగా డా॥రాజారావుగారి 'పుట్టిల్లు' చిత్రం ద్వారా ఆమె సినిమారంగాన్ని పుట్టిల్లు చేసుకొన్నది. డా॥రాజారావు మనసున్న డాక్టరు. లేనివాళ్ళకు ఉచితంగా వైద్యం చేసేవాడు. నేనంటే ఆయనకూ ఆయనంటే నాకూ విడదీయరాని అనుబంధమూ ఏర్పడింది. నాకు వ్యక్తిగతంగా ఆయనే డాక్టర్. ఆయన ప్రజా నాట్య మండలి సభ్యుడు. ఆయన తీసిన 'పుట్టిల్లు'లో ఎందరో ప్రజానాట్యమండలి నటీనటుల్ని 'పుట్టిల్లు' ద్వారా పరిచయం చేసి వారందరూ సినిమారంగంలో నిష్ణాతులయ్యేట్టు లక్షలకు లక్షలు సంపాదించి, ఇళ్ళూ, వాకిళ్ళూ కొనే స్థాయికి గొనివచ్చారు. కానీ ఆయన ఏమీ సంపాదించకపోగా, తెచ్చుకొన్నది పోగొట్టుకొనే స్థితికి వచ్చారు. అయినా ఎవర్నీ 'దేహీ' యని వేషంగానీ డబ్బుగానీ అడిగేవారు కాదు. ఇటు వైద్యంలో అటు సినిమారంగంలో ప్రవేశపెట్టిన విషయంలో హస్తవాసి గల మనిషియని తేలిపోయింది. ఎంతో గొప్ప నటుడు, ఎంతో మనసున్నవాడు. ఏఒక్కరూ ఆయన్ను ఈ వేషం వేయండి అని గౌరవించలేదు. ఒక్కొక్కప్పుడు జమునే ఎంతో గురుభావముతో ఆయనకు తెలియకుండా ఆయన ఇంటికి సహాయం చేస్తుండేది. ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే జమున దయార్ద్రహృదయంగల నటీమణియనీ, పరోపకార పరాయణురాలనీ, జాలిగుండె కలదనీ ఈ వ్యాసంద్వారా చెప్పవలసి వస్తున్నది. ఆమెకు గర్వ మంటారుగానీ గర్వం కించిత్తు కూడా లేదు. ఆత్మగౌరవానికి భిన్నం రానీయదు. ఆమె గొప్పనటీమణి అయ్యుండీ, ఎన్టీఆర్, ఏ.ఎన్.ఆర్‌లతో సమ ఉజ్జీగా నాయిక పాత్రలు ధరించి – ఓ విషయంగా వారు పట్టు దలతో జమునతో నటించమని అన్న ప్పుడు కూడా ఆవిడ హుందాగా తీసుకుంది గానీ, పేపరు స్టేట్‌మెంట్లు ఇవ్వడం, పదిమందివద్ద వారిని తోసి రాజనీ మాట్లా డటం కానీ చేయలేదు. అది ఆమె సంస్కారానికో చిన్న ఉదాహరణం. రెండవ తరం నటులతోనూ, గుమ్మడి, సత్యన్నారాయణ వంటి వారి కాంబినేషన్‌తోనే నటించి తన నిగ్గును కన పరచింది. తరువాత ఏమైందో నాకు గుర్తు లేదుగానీ మరల వారి కాంబినేషన్‌తోనే నటించింది. ఆ చిత్రాలు వారికి విజయ పరంపరలై, వారి గ్రేడునుకొంత పెంచాయనే చెప్పాలి. ఇది పరిశ్రమ సంబంధిత వ్యక్తులో ఒప్పుకోకపోవచ్చు. ఇది సదుద్దేశం. కొన్ని పాత్రలు జమున తప్ప మరొకరు వేయలేరనే చెప్పాలి. హీరోలతో నటించేటప్పుడు మూగమనసులు, శ్రీకృష్ణ తులాభారం ఇలా ఎన్నో చెప్పుకోవాలి. సత్యభామ అంటే జమునే. ఉషాపరిణయంలో 'ఉష' అంటే జమునే! మూగమనసులో 'గౌరీ' పాత్రకోసం జమున పుట్టిందేమో ననిపించింది.

'మూగమనసులు' హిందిలో 'మిలన్' పేరుతో నిర్మించినప్పుడు, ఆమె ఆ గౌరీ పాత్రనే నటించింది. ఆ పాత్ర ఆమెకు మంచిపేరును తీసుకుని రావడమే గాకుండా, ఆ చిత్రం హిందీలో రజితోత్సవం చేసుకున్నది. ఆమె పాత్రకు 'ఫిలిమ్‌ఫేర్' అవార్డు వచ్చింది. పది, పన్నెండు హిందీ చిత్రాల్లో నటించే అవకాశం వచ్చింది. అందరూ బొంబాయి మకాం మారుస్తుందన్నారు కానీ మార్చలేదు. కొందరు పెద్దలు రాజీ కుదర్చడంతో విజయావారి 'గుండమ్మకథ'లో ఇద్దరు మేటి హీరోలతోనూ నటించింది. ఆ చిత్రంలోని పాత్ర 'గౌరీ' పాత్రలాటి చలాకీ పాత్ర. ఇక ఇటు తెలుగులోనూ, తమిళంలోనూ వెనుతిరిగి చూచుకోకుండా చిత్రాలు వచ్చాయ్. ఆమె రెండు షిఫ్టులు కూడా పనిచేసిన రోజులున్నాయ్.

జమున దృక్పథం చాలా గొప్పది. తననింత మేటి స్థానానికి తెచ్చిన ప్రజల కోసం ఏమైనా ప్రతిగా చేయాలి. దేశమునకు నేనేంవి చేయ





## పూజ్యశ్రీ శ్రీవిద్యా ప్రకాశానందగిరి స్వాములవారి శత జయన్తిస్మారక విశేష సంచిక

**2013** సంవత్సర ఏప్రిల్ నెలలో విజయనామ సంవత్సరం, చైత్రమాసంలో జరుగనున్న పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి శతజయన్త్యుత్సవాలను పురస్కరించుకొని పూజ్యశ్రీ స్వాములవారిని గురించి ఒక విశేషసంచికను (శతజయన్తి స్మారికను) ప్రచురించాలని తలంచినాము. సంచిక ఈ క్రింది విషయాలపై రచనలతో వుండాలి. వ్రాతలో పది పేజీలు మించరాదు.

(1) పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాముల వారి పర్యటనలో భక్తుల అనుభవాలు (2) పూజ్యశ్రీ విద్యానందగిరి స్వాములవారి గీతాజ్ఞాన యజ్ఞాలు శ్రోతలపై ప్రభావము. (3) గీతామకరంద ప్రాశస్త్యం (4) శ్రీ స్వాములవారి ఇతర రచనల ప్రాశస్త్యము (5) టి.టి.డి.తో అనుబంధము. (6) శ్రీ మలయాళ స్వాములవారి ఆశయాలను శ్రీ స్వాములవారు సఫలం చేసిన విధానము. (7) శ్రీ స్వాములవారి సామాజిక సేవ (8) శ్రీకాళహస్తి క్షేత్రంలో శ్రీ శుకబ్రహ్మాశ్రమస్థానము (9) శ్రీ స్వాములవారు స్థాపించిన భక్తకన్నప్ప ఉచిత కంటి ఆస్పత్రి విశిష్టత – సేవ. (10) శ్రీ స్వాములవారు శ్రీకాళహస్తిలో విరాళమిచ్చి తన పేరుతో ప్రారంభింపజేసి నడుస్తున్న ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థుల శ్రీ స్వాములవారిని గురించి వ్రాసిన అనుభవాలు – భావాలు.

ఈ పై విషయాలపై రచయితల నుండి వ్యాసాలు స్వాగతింపబడు చున్నవి. పై విషయాలతో పరిచయముగల తమ తమ వ్యాసాలను 31-8-2012లోపల మాకు చేరునట్లు **శ్రీ శుకబ్రహ్మాశ్రమము, శతజయన్తి సంచిక విభాగము, స్వామి విద్యాప్రకాశానందనగర్, శ్రీ శుక బ్రహ్మాశ్రమం (పో), శ్రీకాళహస్తి – 517640, చిత్తూరుజిల్లా, ఆం.ప్ర.** అను చిరునామాకు పంపగోరుచున్నాము.

శ్రీకాళహస్తి

తేదీ: 10-05-2012

ఇట్లు, కార్యదర్శి

**శతజయన్త్యుత్సవ సంఘం**

గలను అనుకొన్నది. దేశసేవ చేయాలంటే కాంగ్రేసే అనువైన పార్టీ. వారి ప్రక్కనుంచీ పిలుపు వచ్చింది. రాజమండ్రి నుంచీ లోక్‌సభ స్థానానికి పోటీచేసి ఘనవిజయం సాధించింది.

వివాహ సమయం వచ్చినా, కక్కువచ్చినా ఆగదంటారు. సినిమావారిని గాక ఓ విద్యావంతుణ్ణి, విజ్ఞుణ్ణి వివాహం చేసుకోవాలనుకుంది. ఆమె వేంకటేశ్వరస్వామి భక్తురాలు. వేంకటేశ్వరుడు తథాస్తు అన్నాడు. ఆయన కొండమీదే జమునకు నచ్చిన వరునితో వివాహం. వరుని పేరుకూడా రమణుడే. నిర్మాత డి.యల్ పెళ్ళి సంరంభాలు చూసారు. సరిగ్గా మూలవిరాట్‌కు వెనుకగా ఉన్నమాడవిధిలోని దక్షిణ భారత ఆర్య వైశ్య సత్రములో వివాహం. నేనూ ఆ వివాహానికి వెళ్ళాను. ఎన్నో భాషల నిర్మాతలు, నటీనటులు, అభిమానులూ ఆ వివాహానికి విచ్చేసారు. చంద్రగిరి ప్రక్కనున్న శ్రీవారి పాదాలనుంచీ ఆడా మగా, పిల్లా పాప అంతా కొండ మెట్లెక్కి వచ్చేసారు. ఆ జనాన్ని చూస్తుంటే కొండ అటు చంద్రగిరి వైపునున్న కళ్యాణ వేంకటేశుని గోపురం వైపు వాలిపోయినట్టు కనిపించింది. ఆయనకూ ఆ పెళ్ళి చూడాలనిపించిందేమో! నాగలాపురంలో పెళ్ళి చేసుకుని, శ్రీనివాస మంగాపురంలో ఆయన కొన్నాళ్ళున్నాడు కదా! పెళ్ళి బట్టలతో ఉన్న జమునా రమణారావులను చూడాలనీ, తన పెళ్ళినాటి దృశ్యాలను నెమరు వేసుకోవాలనీపించింది. ఏమైతేనేం వి జమునా రమణారావుల పుణ్య విశేషమో, కళ్యాణ వేంకటేశ్వరుని దృక్కుల ప్రసరణమో – వేంకటేశ్వరస్వామి మూలవరులను దర్శించడానికి గుడిలో ఒక్కరు లేరు. నేను పదేపదే ఆ ఏడుకొండలవాణ్ణి మైమరచి చూసాను.

పార్లమెంటులో ప్రవేశించినా జమునకేంవీ కొత్త అనిపించలేదు. ప్రజల సమస్యలపై చాలా ధైర్యంగా మాట్లాడేసింది. ఎంతో అనుభవజ్ఞులూ, ఎన్నో పర్యాయములుగా లోక్‌సభకు ఎన్నికైన వారు కూడా అలా ధైర్యంగా మాట్లాడలేదు. తన లోక్‌సభ సభ్యత్వం ఉన్నంతకాలమూ అక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారివారి సమస్యలను పరిష్కరిస్తూ వచ్చారు.

కళారంగం నుంచీ వచ్చిన ఆమెకు కళాకారులు పడ్తున్న కష్టాలు ఆమెను కదిలించి వేసాయ్. అడపా తడపా ఆమె చేస్తున్న సహాయ కార్యక్రమాలను చూచి ఆంద్రప్రదేశ్ రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య సారథ్యానికి జమునే సర్వ సమర్థురాలని అందరూ ముక్త కంఠంతో జమునను ఎన్నుకొన్నారు. ఆ ఎన్నుకొనే సమయానికి ఆమె పుట్టపర్తి సాయిబాబా పుట్టినరోజు వేడుకల్లో ఉన్నారు. స్వామి సమక్షంలో ఉండగా ఆ వార్త వినిపించడం, బాబా ఆశ్శీస్సులే తన సేవకు కొండంత బలం యిస్తాయని విశ్వసించి, సమాఖ్య కార్యదర్శి ఉప్పల వెంకటరావుగారి ద్వారా కళాకారుల పట్టికను తెప్పించారు. రంగస్థల నటులే గాకుండా, హరికథ, బుర్రకథ, వీధి భాగవతం, తోలుబొమ్మలాటవాళ్ళు, పౌరాణిక (వీధి) నాటకాలవారి జీవితాలు దుర్భరావస్తలో ఉన్నాయ్. ఏ కళాకారుణ్ణి కదిలించినా కన్నీటి కథే. అమె హృదయం కరిగిపోయింది. పండుగ పదిరోజులూ తప్ప వారికి కార్యక్రమాలు లేవు. కుటుంబ సమేతంగా పస్తులే! కూడూ, గుడ్డా, నీడా అసలే లేదు. వీళ్ళ పొట్టలు కొడుతున్నవి 16 ఎం.ఎం సినీ ప్రొజెక్టర్లని గుర్తించి ముందు వాటిని ఆపు చేయించారు. కళాకారులందరినీ ఒక గొడుగు క్రిందకు తెచ్చి పేర్లను నమోదుచేయించి , వారు బ్రతికున్నంత కాలమూ జీవన భృతి ఏర్పాటు చేసారు. ఇందు కోసమై ఆమె ఆంధ్రప్రదేశ్ అంతటా పర్యటించారు. ఈ పర్యటనలో వచ్చేవారికీ తనకూ ఆమే ఖర్చులు భరించేవారు. ఎవరైనా ఏదైనా సమావేశాలకు ఆహ్వానిస్తే వృద్ధ కళాకారుల నిధికి సహాయం చేయమనేవారు. మొట్టమొదటిగా రాజమండ్రిలో ఇరవైఅయిదుమంది కళాకారులకు పట్టాలిప్పించారు. విశాఖపట్టణంలో అర ఎకరం చొప్పున పంటపొలం ఇప్పించారు. సూర్యాపేటలోని వీధి భాగవతులకు ఇరవై ఐదు పక్కా యిళ్లు కట్టించారు. తోలుబొమ్మలాట వారి పరిస్థితి మరీ దీనంగా ఉండేది. వారికి కాకినాడ సమీపంలోని మాధవపట్నంలో ఒక పెద్ద తోటను కళాకారులు ఇల్లు కట్టుకొనేట్టు చేసిన మేలు ఆమె పార్లమెంటు సభ్యత్వ కాలంలోనే. ఆమె పట్ల అపార అభిమానంతో ఆ కళాకారులందరూ ఆ కాలనీకి జమునా నగర్ యని పేరు పెట్టుకున్నారు. పదవిని అలంకార ప్రాయంగా గాక జనోపయోగకరంగా తీర్చిదిద్దిన కీర్తి, ఖ్యాతీ ఒక్క జమునకే దక్కుతుంది.

కళాసేవ అంటే కేవలమూ నటించడమే కాదని, పీడిత కళాకారుల ముఖ బింబాలను సంతోషంతో నింపిననాడే 'కళ పరమార్థం' దక్కుతుందని నిరూపించిన జమున, కుటుంబసభ్యులూ పదికాలాలపాటు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని ప్రముఖాంధ్ర ఆకాంక్షిస్తూ, అశీర్వదిస్తోంది.


ఆమె అదృష్టం కొద్దీ అందచందాలు, విద్యా విజ్ఞానం, వినయం, వివేచనం, విమలత్వంకల భర్త రమణారావు లభించడం జమున చేసుకొన్న పుణ్యఫలం. ఆమె మంచి మనసుకు మరో ప్రసూనంగా 'జమున చారిటబుల్ ట్రస్టు' స్థాపించి ఎన్నో దానధర్మాలు చేస్తుండడం ఆమెకే చెల్లింది. ఆమె సత్యసాయిబాబా అంకిత భక్తురాలు. దైవానుగ్రహ సంపన్నత కల జమునా రమణారావు దంపతులు కలిమి, చెలిమి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలి. ●

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**


**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**

# నిజాన్ని నిజంగా చెప్పగల ధీర రచయిత
# నాకు మరణం లేదు, నేను బ్రతికే ఉంటాననే ధీమా
# - కాళోజీ నారాయణరావు ధీరత! -



ఎందరో రచయితలు పుడుతుంటారు. వారు ఉద్దండ కవులే అయినా, నిజాన్ని నిజంగా చెప్పలేరు. కనుకనే వారు బ్రతికున్ననూ పేరుండదు, చచ్చిననూ పేరుండదు.

ఆంధ్రభూమి పోతుగడ్డ. వీరాధి వీరులు పుట్టారు. దేశమునే తమ ప్రాణంగా భావించారు. దేశంకోసమే జీవించారు. దేశంకోసమే ప్రాణాలు విడిచారు. ఇందు నాయకులున్నారు, కవులున్నారు, రచయితలున్నారు. సంస్కర్తలున్నారు, వీరులున్నారు, విప్లవ వీరులున్నారు, కవుల్లో విప్లవ కవులున్నారు.



విప్లవం అంటే విధ్వంసం కాదు. విధ్వంసం కాకుండా వారియందు వివేచన కల్పించడం, దేశముపై ప్రేమను పెంచడం, భక్తిని ప్రేరేపించడం, అభివృద్ధిని పెంచడం.

సర్వేజనాస్సుఖినోభవంతుః లక్ష్యం. స్పర్ధలూ స్వార్థాలూ ఈర్ష్యాద్వేషాలు 'లక్షణం' అయిపోయింది. అవే ఎక్కడెక్కడనూ ప్రత్యక్షమవుతున్నాయ్! అన్నారు సుప్రసిద్ధకవి, ఉద్యమ వేత్తయినటువంటి ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఈ సామాజిక రుగ్మతకు కారణం ఏం విటోగూడా నాలుగుముక్కల్లో చెప్పారు. "అన్నపు రాశులు ఒకచోట! ఆకలిమంటలు ఒకచోట! అలసిన దేహం ఒకచోట! సంపదలన్నీ ఒకచోట! అన్నారు. సమాజంలోని అసమానతలకు కారణం ఇవే! అన్నారు ఆనాటి పరిస్థితులను దృశ్యీకరిస్తూ.


స్వాతంత్ర్యం వచ్చాకా ఇవన్నీ మారతాయనీ, మొదటితరం పోగానే కుర్చీలు పట్టుకుని వేలాడే వారుంటారనీ ఊహించలేదు.

బాధ్యత ఎరుగని స్వేచ్ఛ! బానిసత్వపు లక్షణము! విచ్చలవిడి వర్తనము! స్వేచ్ఛా స్వాతంత్రాలని భావించే వాడెవరు బాధ్యతగల పౌరులెవ్వరు! అన్నారు కాళోజీ నారాయణరావు. అనాడే సంపద ఒకచోట పోగుపడడంతో భవిష్యత్తులో విప్లవాలకు కారణమవుతుంది. నినాదాలు వల్లించేవారిలో చిత్తశుద్ధి లేదని, నీతివచనాలు మాటలకే పరిమితమని ఆయన చెప్పినదే వాస్తవమయింది. అంటూ సాగిపోవుట బ్రతుకు, ఆగిపోవుట చావు అని ముక్తాయింపు యిచ్చారు.

1913 సం॥ము సెప్టెంబర్ 9న ఆయన జన్మించారు.

ఇంకేమి కావాలి! ఇంకేమి చేయాలి! బ్రతికినన్నాళ్ళూ నిన్ను బాపుయని పిలిచితిమి! చచ్చిపోయిన నిన్ను జాతిపితను చేసితిమి! మహాత్ముని నీతిమాటలు విస్మరించి, ఆడంబరాలు అంబారీలెక్కి ప్రజలను మరచిన నేతలు ఇంతకంటే ఏం వి చేస్తారని కాళోజీ ఆవేదన. నిజాన్ని నిర్భయంగా చాటుతానన్నాడు. లోపాలను చూపించినంతనే కోపమింత ఎందులకు? కల్లును కల్లని చాటకుండిన కాళోజీ కవి ఎందుకు అని తన్ను తానే ప్రశ్నించుకున్న ప్రజాకవి. మానవుని మానవుని మాదిరిగా మన్నించలేనంత మలినమైనది నేటి జాతి' యని ఒక్క మాటలో తేల్చివేసారు.

ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలికయని చెబుతూ తన అక్షఱ ఆయుధాలను తూణీరాల్లా రెండు చేతులల్లా సంధించారు.



**మనిషి ఎంత మంచివాడు**
**చనిపోయిన వాడి చెడును**
**వెనువెంటనే మరుస్తాడు**
**కని మంచినె తలుస్తాడు**

అన్న కాళోజీయే

**మనిషి ఎంత చెడ్డవాడు**
**బ్రతికి ఉన్న మనిషిలోని**
**మంచినెపుడు గుర్తించడు**
**చెడును వెదికి కెలుకుతాడు!**

– ఇదెంతటి సత్యమున్నదో గ్రహించండి. మనిషిని గుండెలోతుల్లోకి పోయి, మనిషిలో అణిగియున్న సత్యాన్ని వెలికిదీసాడు.

ఒంటూపరి (ఒక్కగ) మనిషైయిన కాళోజీ అన్యాయం చేసేవాడెంతటివాడైనా, ఏ పదవిలో ఉన్నా నిలదీసేవాడు. తన అక్షఱ ఆయుధాలతో ద్రోహులెవ్వరినీ విడిచిపెట్టలేదు. పూర్వపు ప్రధాని, బహుభాషా పండితుడు పి.వి. నరసింహారావు ఆయనకు మంచి మిత్రుడు. తన అన్న రామేశ్వరరావు కుటుంబాన్ని చూచుకుంటూ, జీవితాంతం ఉద్యమాలకు బాసటగా నిలిచాడు. 1956 సం॥ములో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును ఆహ్వానించినా 1969 సం॥ ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఎంచుకున్నారు. తెలంగాణా ఉద్యమంలో తెలంగాణా కవులంతా కలిసి ఎంత కవిత్వాన్ని సృష్టించారో కాళోజీ ఒక్కరూ అంత కవిత్వాన్ని వ్రాసారు. ఆయన కలం వేటుకు గురికాని నాయకులు లేరు. నిర్భయంగా నిశితంగా వ్రాయడంలో కాళోజీకి సాటియగు వారు లేరు. ఆయన్ను భారత ప్రభుత్వం పద్మభూషణ్‌గా గౌరవించింది. రాష్ట్ర శాసనసభ శాసనమండలి సభ్యత్వమిచ్చింది. 2002 నవంబర్ 3న ఈ వయోవృద్ధ కవి, ప్రజాకవి, దేశభక్తుడూ చివరి శ్వాస విడిచారు. దేశంలోని యువత అంతా ఆయన అంతిమ యాత్రకు తరలివచ్చింది. కాళోజీ కోరిక ప్రకారం ఆయన పార్థివ దేహాన్ని స్థానిక కాకతీయ వైద్య కళాశాలకు అప్పగించారు. ●

# కృషి, పట్టుదల ఉంటే అవిటితనం అడ్డురాదని అవిటివారిపట్ల ఆశాజ్యోతిగా నిలిచిన హెలెన్ కెల్లర్!




ఆమె భారతీయురాలు కాదు! అయితే ప్రాచీన భారతీయులకున్న, క్షమ, సేవాశీలం ఆమెకున్నాయ్. ఆమె సేవాగుణం, అవిటితనాన్ని పట్టించుకోని కృషీ–గిరులూ, తరువులూ, సాగరాలను దాటి భారతదేశంలోని రవీంద్ర కవీంద్రుని మెప్పులు కూడా పొందింది. కృషి ఉంటే ఋషులవుతారనడానికి ఇంతకన్నా నిదర్శనమేముంది.

ఆ బాలిక పుట్టుకతో ఆరోగ్యవంతురాలు. కాని క్రమంగా ఆమె చూపును వినికిడిని కోల్పోయింది. మాట్లాడటం కష్టమైంది. మెదడుకు సంబంధించిన వ్యాధి వల్ల పై లోపాలు ఏర్పడినాయన్నారు వైద్యులు. ఇన్ని వైకల్యాలతో బాధపడుతున్న ఆమె పట్టుదలతో, ప్రపంచవ్యాప్తంగా కీర్తినందుకొన్నది. ఆమె జీవిత చరిత్ర పలు భాషలలో ప్రచురింపబడింది. ఆమె చరిత్రను సినిమాగా తీశారు. అటువంటి పట్టుదల గల యువతి పేరు హెలెన్ కెల్లర్.

హెలెన్ కెల్లర్ 1880 జూన్ 27న అమెరికా అలబామాలోని టస్కుంబెలో పుట్టింది. తల్లి కటే ఏడమ్స్ కెల్లర్, తండ్రి ఆర్థర్ హెన్లే కెల్లర్. పేరుప్రతిష్ఠలు కల వంశం వారిది. హెన్లే కెల్లర్ సైన్యాధికారిగా వుండేవాడు. ప్రత్తిపంటను పండించేవాడు. ఒక వారపత్రికకు సంపాదకులుగా పనిచేసేవాడు.

హెలెన్ కెల్లర్ 19 నెలల పాపగా వున్నప్పుడు మెదడుకు సంబంధించిన వ్యాధికి గురైనట్లు డాక్టర్లు చెప్పారు. క్రమంగా ఆమె వినికిడి శక్తిని, కంటిచూపును కోల్పోయింది. వంట మనిషి కుమార్తె ఆరు సంవత్సరాల అమ్మాయి మార్తి వాషింగ్‌టన్ సైగల ద్వారా పేర్లను నేర్పింది. అరవైకి పైగా సైగలను నేర్చి కుటుంబ సభ్యులతో, సైగల భాషలతో మాట్లాడేది.

1886లో, ఆమె తల్లి, ఛార్లెస్ డికెన్స్ రాసిన "అమెరికన్ నోట్స్"లో గుడ్డి, చెవిటి అయిన "లాలా బ్రిగ్డ్‌మన్' అనే బిడ్డను గురించి తెలుసుకొన్నది. కొందరు వైద్యులు ఆమె వ్యాధినివారణ కాజాలదన్నారు. కాని టెలిఫోన్ ఆవిష్కర్త అలెగ్జాండర్ గ్రాహం బెల్‌ను కలుసుకోమన్నారు. గ్రాహం బెల్ చెవిటి పిల్లలకు బోధన చేసేవాడు. అతడు అంధుల కోసం నడపబడుతున్న పెర్కిన్స్ సంస్థ అధిపతి మైకే అనెగ్నోస్, హెలెన్‌కు ఒక బోధకురాలిని నియమింపచేశాడు. ఆమె పేరు, ఆనే సల్లివాన్. ఆన్‌సల్లివాన్ 1887 మార్చిలో హెలెన్ కెల్లర్ కుటుంబం వారివద్ద చేరింది. ఆమె వేళ్ల స్పర్శతో మాటలు నేర్పింది. ఒక బొమ్మను తాకించి దాని పేరు 'డాల్' అనే పదాన్ని నేర్పింది. క్రమంగా 'మగ్'ను చూపి దాని పేరు నేర్పింది. కెల్లర్ అల్లరి చేసేది. కాని క్రమంగా చేతులపై నీళ్లు పోసి 'వాటర్' అనే పదాన్ని నేర్పింది. క్రమంగా ఇతర వస్తువుల పేర్లు నేర్పింది. హెలెన్ తనే తల దువ్వుకోవటం, షూస్ వేసుకోవడం మొదలగు పనులు నేర్చుకొన్నది. కొన్ని గంటల్లోనే 32 పదాలు నేర్చుకొన్నది. హెలెన్ తెలివితేటలను గమనించి వారు ఆశ్చర్యపడినారు. బ్రెయిలీ లిపిని చదవటం, బ్రెయిలి టైప్‌రైటర్‌ను ఉపయోగించి చిన్న రచనలను చదవటం నేర్చుకొన్నది.

1888 మే నెలలో అంధుల కోసం ప్రారంభమైన పెర్కిగ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది. 1894లో హెలెన్ కెల్లర్ ఆనే సలివాన్ న్యూయార్క్‌లోని 'రైట్ హ్యూమసన్ స్కూల్'లో చేరింది. ఆ బడిలో చెవిటి వారికి చదువు నేర్పేవారు. కొంతకాలం, యువతరం కోసం ప్రారంభమైన కేంబ్రిడ్జి స్కూల్‌లోను 1900లో ర్యాడ్ క్లిఫ్ కాలేజీలోను చదివింది. ప్రముఖ రచయిత మార్క్ ట్వేన్ 'స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ' యజమాని, హెన్రి హటింగ్‌టన రోజర్స్ అతని భార్య, కెల్లర్ కాలేజ్ చదువు ఆర్థికంగా సహకరించింది. హెలెన్ 1904లో తన 24వ ఏట, బి.ఎ. పట్టా అందుకొన్నది. ఆమె ప్రముఖ ఆస్ట్రేలియన్ తత్త్వవేత్తకు హెలెన్‌ను పరిచయం చేసింది.

1904 జూన్ 28న బ్రెయిలీ టైప్ రైటర్‌లో "ద స్టోరి ఆఫ్ మై లైఫ్" అనే ఆత్మకథను రాసింది. అది 50 భాషల్లోకి అనువదించబడింది. "ద వర్ల్డ్ ఐ లివ్ ఇన్" అనే గ్రంథం ద్వారా, ప్రపంచంపై తన ఆలోచనలను రాసింది. హెలెన్ తన లోపాలను అధిగమించి కొత్త మార్గాలను, పాఠకులకు తెలుసుకోగల్గిందనే విషయం జాన్ మేసి, లోకానికి తెలియజేశాడు. 1909లో హెలెన్ సోషలిస్ట్ పార్టీ సభ్యురాలైంది. రాజకీయాలలో దిట్ట అయింది. 1909 – 1921 మధ్య కార్మికుల కోసం పలు రచనలు చేసింది. ఆమె రాసిన వ్యాసాలు "ఔట్ ఆఫ్ ద డార్క్" అనే పుస్తకంగా వెలువడ్డాయి. ఆ రీతిగా హెలెన్ పేరు లోకంలో వ్యాపించింది. హెలెన్ కెల్లర్ అన్ సలివాన్‌లో కలసి ప్రపంచ యాత్రకు బయలుదేరింది. తన ఉపన్యాసాల ద్వారా శ్రోతలను ఆకట్టుకొన్నది. 'డెలివరెన్స్" అనే పేరుతో ఆమె జీవిత విశేషాలను తెలిపే హాలీవుడ్ చిత్ర నిర్మాణం చేయాలనుకున్నది. కాని ఆమే ఆ ప్రయత్నాన్ని మానుకొన్నది.

1946–1957 మధ్య హెలెన్‌కెల్లర్ ఆన్‌సలివాన్, ఐదు ఖండాలలో 39 దేశాలు దర్శించారు. జపాన్‌కు రెండుమార్లు వెళ్లడంతో ఆ దేశ ప్రజా అభిమానాన్ని చూరగొన్నారు. అమెరికా దేశాధ్యక్షులను కలుసుకొన్నారు. అమెరికన్ ఫౌండేషన్ ఫర్ బ్లైండ్' కోసం విరాళాలు సేకరించారు. ఆమె ఆధ్యాత్మిక ఆత్మకథ "మై రిలిజన్" 1927లో ప్రచురింపబడింది. అనేక దేశాలు ఆమెను సత్కరించాయి. 1999లో 20వ శతాబ్దపు ప్రముఖ ప్రజాసేవకురాలుగా, గాలిప్పల్ ప్రకటించింది.

చెవిటిపిల్లల ప్రీ ప్రైమరీ పాఠశాలను మైసూరులో ప్రారంభించిన కె.శ్రీనివాసన్ ఆ స్కూల్‌ను హెలెన్ కెల్లర్‌కు అంకితం చేశారు. అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా పనిచేసిన హెలెన్ కెల్లర్ విక్టోరియా రాణి ప్రశంసలందుకొన్నారు. అలబామా రాష్ట్రం తన ముద్దు బిడ్డ కెల్లర్‌ను స్టేట్ క్వార్టర్‌పై ముద్రించి గౌరవించింది. హెలెన్ కెల్లర్ తన 87వ ఏట 1968 జూన్ 1వ తేదీన తుదిశ్వాస వదిలారు.

– జానమద్ది హనుమచ్ఛాస్త్రి, కడప


*Compliments from*

**Sri Krishna Bhat**

When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala

**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504

**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464



# మాయా గోపిక

రాధాదేవి స్నేహితురాలు చంద్రానన. గర్గ మహర్షి శిష్యురాలు. అరువది నాలుగు కళలలోనూ నిష్ణాతురాలు. ఒకసారి రాధాదేవి తన యిష్టసఖియైన చంద్రాననతో సకల శ్రేయస్సును నొసగు వ్రతం, పరమాత్మకు ప్రీతికరమైనది, పరమాత్మను వశం చేసుకొనేది ఏదైనా వ్రతం చెప్పమని ప్రార్థించింది.

చంద్రానన "తులసీ వ్రతము" గురించి చెప్పింది. తులసిని ముట్టుకొనుట, పూజించుట, నాటుట, నీరుపోయుట, స్మరించుట, కీర్తించుట, దర్శించుట వలన తరించవచ్చును. తులసి వనం పెంచడం వలన సకల శ్రేయస్సులు, వంశాభివృద్ధి కలుగుతుంది. సువర్ణదానం కంటే తులసి వనం పెంచడం శ్రేష్ఠం. తులసి మొక్క ఉన్న దగ్గరకు కాలుడు రావడానికి భయపడతాడు. మన పాపములన్నియు తులసిని సేవించుటవలన పటాపంచలగును. పునర్జన్మ ఉండదు.ముక్కోటి దేవతలు , సర్వ తీర్థములు, పుష్కరుడు తులసిని ఆశ్రయించి యుందురు. తులసి వనంలో శ్రాద్ధాదులు పెట్టిన పితృదేవతలు సంతృప్తి చెందుదురు. తులసీ సేవ చేయువారికి వెన్నంటి పరమాత్మ యుండును.

చంద్రానన మాటలకు రాధాదేవి కడు ముదమందెను.

సుముహూర్తమున రాధాదేవి తులసీవ్రతము ఆరంభించెను. పాలు , ద్రాక్షరసము, చెరకు రసము, పుట్టతేనె, పంచదారలతో కూడిన పంచామృతముతో అభిషేకించెను. తులసిని యధావిధి పూజించెను. తులసి కోటలోని తులసిని స్తోత్రములతో స్తుతించెను. మంచి ముత్తెములు దానమొసగెను. భూరి దానములు చేసెను.

శాస్త్రోక్తముగా జరిగిన ఆ వ్రతమునకు తులసీ మాత ప్రత్యక్షమై రాధాదేవిని ఆలింగనము చేసుకొని ఆశీర్వదించెను. నీ భక్తి ప్రపత్తులు అసాధారణమైనవి. నీవు జగన్మాతవు. నీ కోర్కె ఫలించును. జగన్నాథునకు నీవు పట్టపురాణి వగుదువు. రాధాదేవి తులసీ దేవితో పరమాత్మునిపై అవ్యాజమైన ప్రేమ కలిగియుండునట్లు వరము కోరుకొనెను.

తులసి తథాస్తు యని అంతర్ధానమయ్యెను.

రాధాదేవి ఆచరిస్తున్న వ్రతం సంగతివిన్న మాధవుడు ఆమెను పరీక్షింపదలచి మాయా గోపిక రూపమున ఆమెవద్దకు వచ్చెను. శిరమున పెద్ద కొప్పు. అందులో పరిమళ పుష్పములనలంకరించుకొనెను. నుదుట నయాపైసా అంత కుంకుమబొట్టు, మెడలో ముత్యాల హారము చెవులకు రింగులు, ముక్కుకు నత్తు ఆకుపచ్చని చీర, మందారరంగు రవిక, ముంజేతివరకు గాజులు అందెలు. అందానికి మారుపేరుగా వృషభపురిలో అవతరించింది. ఆబాలగోపాలాన్ని కలవరపరిచే ఆమె అందం వర్ణనాతీతం.

మాయా గోపిక రాధాదేవి మందిరంలో ప్రవేశించింది. రాధాదేవి కనిపించలేదు. ఆమె తోటలో తులసిని ఆరాధిస్తున్నదని చెలికత్తెలు చెప్పారు.

ఆమె అక్కడికే వెళ్లింది. ఒకరిని ఒకరు తేరిపార చూసుకొన్నారు. ఒకరి అంద చందములు మరొకరిని ముగ్ధులను చేశాయి. ఒకరినొకరు కౌగలించుకొని కుశల ప్రశ్నలు వేసుకొన్నారు.

రాధాదేవి మాయా గోపికకు స్వాగతం పలికి వేదికపై కూర్చోబెట్టింది. అమ్మా నీరాక నాకు ఆనందదాయకం. నీవే సీమదానవు. నీవంటి సౌందర్యరాశిని ఎక్కడా చూడలేదు. నీ పాదధూళిచే ఈ ఉద్యానవనం పావన మయ్యింది. నా సేవలనంగీకరించి నన్ను కృతార్థురాలిని చేయుమని ప్రార్థించెను.

మాయా గోపిక మందహాసము చిందించింది.

అమ్మా నీ చిలిపి చేష్టలు మందగమనం మందహాసం నన్ను కలవర పర్చుచున్నవి. నిన్ను చూచిన నా ఆరాధ్యదైవము మధుసూదనుడు తలపుకు వస్తున్నాడు. అతనితో మాటలాడుచున్న అనుభూతి కలుగుతోంది.

మాయా గోపిక సిగ్గు నభినయిస్తూ పైట సర్దుకుంది. నా నివాసము ఉత్తరదిక్కు. గోపికలు ప్రతిదినము నన్ను కొల్చుచుందురు. నన్ను "గోపదేవత" యందురు. నీ అందచందములు లలితయను గోపికద్వారా తెలియవచ్చింది. నిన్నొకసారి చూసిపోదామని యిక్కడకు వచ్చితిని. అలా వారు ముచ్చడించుకొనుచు, పరస్పరం కౌగలించుకొనుచు, ముద్దాడుచూ సాయంత్రమువరకు గడిపిరి. చీకటి పడుటచే ఎవరి గృహములకు వారు వెడలిరి.

మర్నాడు శుభోదయాన మాయాగోపిక రాధాదేవి దగ్గరకు వచ్చింది. అప్పుడు రాధాదేవి సర్వాలంకార భూషితమై, దీపధూపములు వెలిగించి స్వామిని పరిమళ ద్రవ్యములతో పూజించుచుండెను.

పూజానంతరము తీర్థప్రసాదములు మాయాగోపిక కిచ్చెను.

నీ ప్రియుడు ఆ చిలిపి కృష్ణుడనివిని చాలా విచారించితిని. ఆ నల్లనివాడు శీలములేనివాడు. నీవో రూప గుణ సంపదలతో ఒప్పారుదానవు. వానిని కట్టుకుని నీ కేమి సుఖమునీయగలడు. నీ మనస్సు మార్చుకో. అతడు నలుపు. నీవు మల్లెలవంటి కాంతితో ఒప్పారు శుద్ధ స్ఫటికమువలె తెల్లగా నున్నావు. మీ ఇద్దరికి హస్తిమ శకాంతరం తేడా ఉంది. అని నిష్ఠూరముగా మాట్లాడి కృష్ణుణ్ణి ఆక్షేపించెను.

రాధాదేవి అమ్మా నువ్వు పొరబడితివి. నా ప్రియుడు సాక్షాత్తు పరమాత్మ. ముక్కోటి దేవతల అందచందములు గుణగణములు కలవాడు. ఆయన రూపురేఖా విలాసములు సనక సనందాదులకే గోచరము కాలేదు. భుజంగము ఆభరణముగా కలిగిన ఈశ్వరుడే మురళీకృష్ణుని చూచి ముగ్ధుడగును. అతడు నలుపు అన్నావు. ఇంద్రనీలము నలుపు. సముద్రము నలుపు. ఆయన స్వచ్ఛతకు ప్రతిరూపము. ఆ పీతాంబరుని అందచందములు వర్ణించనలవి కాదు. ఆ దివ్యమంగళ విగ్రహుని చూచి తపోధనులే మోహితులౌతారు. అతడు దయలేని వాడంటివి. సకల దేవతలు అతని కృపవలన బ్రతుకుచున్నారు. అతని కరుణా కటాక్ష వీక్షణములు ప్రవేశించని భువనభోంతరాళములు లేవు. సర్వ ప్రాణులు అతని దయార్ద్ర దృక్కులపై ఆధారపడియున్నారు. శ్రీకృష్ణునికంటె ప్రియతమమైన వస్తువు మరొకటి లేదని దృఢముగా రాధ పల్కెను.

ఆమె పల్కులకు మాయా గోపిక మందహాసముతో చలించిపోయెను. నీ కంతటి ప్రేమాభిమానములున్నవని నేనూహించలేకపోతిని. నీవు స్మరించినంతనే ఆ సుందర మనోహరుడు ఇక్కడ ప్రత్యక్షమైనచో నీ పలుకులు విశ్వసింతును అనెను.

రాధాదేవి శ్రీకృష్ణ ప్రభువును స్మరించి ఆహ్వానించెను.

రాధాదేవి భక్తి తత్పరతకు మాయా గోపిక వేషముమార్చి తన నిజరూపమును దాల్చెను. మురళీధరుడు ప్రత్యక్షమయ్యెను. రాధాదేవి పరమాత్మను కౌగలించుకొనెను. రాధాకృష్ణుల ప్రేమ పరమ పవిత్రమైనది. అది లౌకికమైన ప్రేమకాదు. అవ్యాజమైన ప్రేమ, అనంతమైన ప్రేమ. అతి పవిత్రమైన ప్రేమ.

– అవసరాల లక్ష్మీపతిరావు

# అధ్యాత్మ రామాయణ విశేషం

అధ్యాత్మ రామాయణం బ్రహ్మాండ పురాణంలో భాగం. దీన్ని వ్యాసుడు రాశాడు. ఈ రామాయణాన్ని శివుడు పార్వతికి చెప్పినట్టుంది. దీనిలో మధ్యమధ్య అధ్యాత్మిక, నైతిక గాథలు చాలా కనిపిస్తాయి. వాల్మీకి రామాయణంలో లేని ఎన్నో సన్నివేశాలు అధ్యాత్మ రామాయణంలో ఉన్నాయి. వాల్మీకి రాముణ్ణి ఉత్తమ మానవుడిగా వర్ణిస్తే, వ్యాసుడు రాముని దేవునిగా చిత్రిస్తాడు. సీత తన నిజరూపాన్ని అగ్నిలో ఉంచి, మాయ సీతగా రావణుని వెంట వెళ్తుంది. రావణుడి నాభిలో అమృతభాండం ఉందని విభీషణుడు రాముడితో చెప్తాడు. సీత లంకనుంచి రాగానే అగ్ని ప్రవేశం చేసి నిజరూపం పొందుతుంది. వైకుంఠం చేరాలని ఆమె త్వరపడుతుంది. అహల్య శాపం పొంది, శిలలో నిరాహారగా ఉంటుంది. రాముడు విష్ణువని, సీత జగన్మాత అని కుంభకర్ణుడు రావణుడితో చెప్తాడు. అప్పుడు రావణుడు రాముడు భగవంతుడని తనకు తెలుసునని, రాముని చేతిలో మరణాన్ని పొందడానికే తానీ యుద్ధం చేస్తున్నానని చెప్తాడు. రావణుని అంతమొందించి, సీతతో కలిసి అయోధ్యకు వెళ్తున్న రాముడు సీతకు ఆయా స్థల విశేషాల్ని తెలుపుతూ 'అత్ర రామేశ్వరోదేవో మయాశంభుః ప్రతిష్ఠితః' అని రామేశ్వరంలో లింగ ప్రతిష్ఠ చేశానని చెప్తాడు. ఈ సన్నివేశం వాల్మీకి రామాయణంలో లేదు. హనుమంతుడు రుద్రాంశ సంభూతుడని, శివపార్వతులు మర్కట రూపులై దాంపత్యం చేయగా జన్మించాడని అధ్యాత్మ రామాయణంలో ఉంది.

ప్రతీ పురాణంలోనూ 'రామాయణ ప్రస్తావన ఉన్నది. వ్యాసులవారు బ్రహ్మాండపురాణంలో 4వేల శ్లోకాల్లో రామాయణం రచించారు. రాముని మానవునిగాకుండా భగవంతునిగా చూపించారు. అరుదైన 'అధ్యాత్మ రామాయణంను గోటేటి శ్రీరామారావు తెనిగించారు. దీనిపై హిందూ పత్రికే అభిప్రాయం తెలిపిందో ప్రక్కన ప్రచురించాం.

**VYASAKRUTA ADHYATMA RAMAYANAM:** Translation by Goteti Srirama Rao; Ramaraj Publications, 64, Thambaiah Reddy Street, West Mabalam, Chennai-600033. Rs. 120.

THE RAMAYANA represents the cultural ethos of the Indian subcontinent. The story of Rama has travelled beyond the Indian shores and the ones in vogue in countries such as Indonesia and Cambodia had their own variations. Even in India, there are different versions of the epic. Besides the Valmiki Ramayana (hailed as the *Aadi Kaavya*) and the ones in regional languages based on it, there are Adhyatma Ramayana, Ananda Ramayana, Vasista Ramayana and so on.

Tradition ascribes the authorship of Adhyatma Ramayana to Veda Vyasa, since it is an integral part of the *Brahmanda Purana*. This work in Sanskrit, which has more than 4,000 verses, presents the story as told by Siva to Parvati. In fact, Tulsidas' *Ramacharita Manas* is based on it. If the style of narration sounds more *puranic*, with Siva responding to Parvati's questions, there is a greater accent on philosophy of the Advaita school and on Bhakti. Noted writer, Goteti Rama Rao has translated all the seven cantos with remarkable commitment and devotion. Off and on, he has cited verses from the *Bhagavata Purana* and these quotations have served to enrich the quality of his work.




# ఒత్తిడిని జయించే సప్త మార్గాలు

మనిషిని సప్త వ్యసనాలు ఎలా ఏడిపిస్తాయో – అలాగే ఒత్తిడిని తగ్గించడానికి ఏడు మార్గాలున్నాయ్ అన్నారు పెద్దలు.

చిన్న పిల్లలనుంచి పెద్దలదాకా అందరిలో కనిపించేది ఒత్తిడి. తీవ్రమైన ఒత్తిడివల్ల చర్మసమస్యలు, కడుపులో అల్సర్లు, బి.పి, నిద్రలేమి లాంటి సమస్యలు వచ్చి పడతాయి. ఎప్పుడూ చిరాకుపడువాళ్లు చాలా వత్తిడిలో ఉన్నారన్నమాటే. తప్పించుకోవాలనడానికి ఏడు చిట్కాలు చెప్పారు.

1. లక్ష్యం – స్పష్టమైన లక్ష్యం ఉండాలి. మనస్సులో గజిబిజి లేకుండా మనకు కావాల్సిందేమిటన్న విషయం తెలుసుకోవాలి. దాని పట్ల అవగాహన పెంచుకున్నపుడు తద్వారా ఒత్తిడి తగ్గుతుంది.
2. ఆహారం – కాఫీ, టీ, ఆల్కహాల్, పంచదార స్ట్రెస్‌ను పెంచుతాయి. దీనిబదులు గ్రీన్ టీ తీసుకోవచ్చు. పంచదార బదులు తేనెను వాడవచ్చు. తీసుకొనే ఆహారం ఆదరాబాదరాగా కాకుండా నెమ్మదిగా తినాలి.
3. స్నానం – వేడినీటితో స్నానం వల్ల ఎంతో రిలాక్స్ అవుతాంఒత్తిడి ఎక్కువగా ఉందనుకున్నప్పుడు గోరువెచ్చని నీటిలో లావెండర్ ఆయిల్ వేసి స్నానం చేయండి.
4. అరోమాథెరపీ – సువాసనలు ఒత్తిడిని తగ్గిస్తాయి. ముఖ్యంగా లావెండర్ ఫ్లేవర్ ఉన్న పర్‌ఫ్యూమ్స్‌ని వాసన చూడటం వల్ల రిలాక్స్ అవుతాము.
5. వ్యాయామం – వ్యాయామం చేసేటపుడు మెదడు సంతోషం కలిగించే హార్మోనులు విడుదల చేస్తుంది. దీనివల్ల మానసికంగా రిలాక్స్ అవుతాం. వాకింగ్, స్విమ్మింగ్, డాన్సింగ్....ఇలా ఏదైనా చేయండి. యోగా, ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజులుకూడా శరీరాన్నే కాకుండా మనసునూ తేలికపరుస్తాయి.
6. ఆధ్యాత్మికత – ఇష్టదేవతా ప్రార్థన చేయడం వల్ల ధ్యానంతో కలిగే రిలీఫ్ ఉంటుంది. ఎదుటవారికి సాయం చేయడం ద్వారా కలిగే సంతోషం కూడా వత్తిడిని తగ్గిస్తుంది.
7. షేరింగ్ – మీరు ఎదుర్కొంటున్న సమస్య గురించి ఆత్మీయులతో చర్చించడం వల్ల ప్రశాంతులవుతారు. ●

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్‌బత్తి